అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

సూర్యశేఖర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5: అంకితభావంతో పనిచేసే ఉద్యోగికి తగిన గుర్తింపు ఉంటుందని ఎంఈవోలు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్‌నాయక్, మద్దిలేటి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు సూర్యశేఖర్‌రెడ్డి దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు సూర్యశేఖర్‌రెడ్డి అంకిత భావంతో పని చేశాడన్నారు. సూర్యశేఖర్‌రెడ్డి ఉద్యోగ విరమణ పొందుతుంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దు:ఖించడమే అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీపీఆర్టీయూ నాయకులు మహిపాల్‌రెడ్డి, రాయినిపల్లి శ్రీనివాసులు, యూటీఎఫ్ నాయకులు డి.కృష్ణయ్య, రవిప్రసాద్‌గౌడ్, పీఆర్‌టీయూ నాయకులు వరప్రసాదరావు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ల బహిష్కరణ

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింత, ఏప్రిల్ 5: మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మపై సీపీఐ, బీజేపీ కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాస తీర్మాణం పెట్టిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు మారెడి రాజశేఖర్‌రెడ్డి, సింధులను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ తెలిపారు. శుక్రవారం నర్సింహులుగౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తూ అవిశ్వాస తీర్మానానికి సంతకాలు చేయడంతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్లను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

ఓఆర్ఎస్ నీటిని తరచుగా తాగాలి

గద్వాల టౌన్, ఏప్రిల్ 5 : ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతిఒక్కరూ ఓఆర్ఎస్ నీటిని తరచుగా తాగాలని సీహెచ్‌వో రామకృష్ణ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని భీంనగర్‌లో సంచార జాతుల వారికి శుక్రవారం వైద్యా శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్యామ్‌సుందర్, మక్సూద్, వెంకటేశ్, కొండన్న ఉన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

కొత్తకోట, ఏప్రిల్ 5: పట్టణంలోని చౌరస్తాలో శుక్రవారం వైద్య సిబ్బంది ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ రోజు రోజుకూ ఎండల తీవ్రత అధిక మౌతుందని, ప్రజలు బయటికి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ప్రశాంత్, రవీందర్‌రెడ్డి, నాగన్నసాగర్, పెంటన్నయాదవ్, మహేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

వనపర్తి, ఏప్రిల్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు వెంటనే రూ.2లక్షల రుణామాఫీ చేయాలంటూ బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణ, జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయాలని, ధాన్యం మద్దతు ధరకు రూ.500 బోనస్ ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు రూ.25వేలు, రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రామ్‌రెడ్డి, బీచుపల్లినాయుడు, జ్ఞానేశ్వర్, సుమిత్రమ్మ, రాధమ్మ పాల్గొన్నారు.

భారీగా మద్యం పట్టివేత : కేసు నమోదు

ఉండవెల్లి, ఏప్రిల్ 5 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్ఎస్‌టీ టీమ్ అధికారులు గ్రామాల్లో చేపట్టిన తనిఖీల్లో భాగంగా భారీగా మద్యం పట్టుబడిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం ప్రకారం ఎఫ్ఎస్‌టీ టీమ్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన నరేశ్ ఇంట్లో తెల్లవారుజామున ఒంటి గంటకు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 323 బీర్లు, 99 విస్కీ సీసాలు ఉన్నట్లు గుర్తించారు. 232.584లీటర్ల మద్యం విలువ రూ.83,450గా నిర్ధారించారు. అలాగే శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా ఈ తాండ్రపాడు గ్రామానికి చెందిన తెలుగు చిన్న 272మద్యం సీసాలను బైక్‌పై తరలిస్తుండగా ఉండవెల్లిలో ఏఎస్సై సుబ్బారెడ్డికి తనిఖీలు చేసి మద్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు . మద్యం విలువ రూ.32,559 ఉంటుందన్నారు.

మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడికి ఎమ్మెల్యే నివాళి

అలంపూర్, ఏప్రిల్ 5: అలంపూర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు, విశ్రాంత ఎంఈవో బతుకయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బతుకయ్య పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సదానందమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు మక్తార్, దుబ్బ వెంకటేశ్వర్లు, రఘురెడ్డి, దివాకర్ ఉన్నారు.

సామాజిక విప్లవ యోధుడు జగ్జీవన్‌రామ్

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి కలెక్టరేట్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

గద్వాల కలెక్టరేట్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

వనపర్తి, ఏప్రిల్ 5: స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి ని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్‌తో కలిసి జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. నాటి మహానుభావుల కృషి ఫలితమే నేడు సామాజిక వర్గాలకు అందుతున్న ఫలితాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ డీడబ్ల్యూవో నుషిత, ఏవో భానుప్రకాశ్, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, జిల్లా అధికారులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు గందం నాగరాజు, కోళ్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి : కలెక్టర్ సంతోష్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 5 : అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, వెంకటేశ్వర్లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివక్ష లేని సమాజం కోసం పోరాటం చేశారని, బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందారన్నారు. కార్యక్రమంలో అధికారులు వీర భద్రప్ప, కాంతమ్మ, శ్వేతప్రియదర్శిని, నర్సింగరావు, రమేశ్‌బాబు ఉన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5: జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ రక్షితా మూర్తి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, సీఐలు నాగభూషణం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఆర్ఐ స్సైలు, బీసీఆర్‌బీ ఎస్సై , సిబ్బంది , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆదిత్యరెడ్డి, రాజేంద్రప్రసాద్, కిరణ్‌కుమార్, రాములు, ఎండీ బాబా, పుట్టపాగ మహేశ్, శ్రీనివాస్‌గౌడ్, సతీశ్‌కుమార్, వెంకటేశ్, వెంకన్న, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు రాజారాం ప్రకాశ్, నాయకంటి నర్సింహశర్మ, గిరిరాజాచారి, గంధం నాగరాజు, దేవన్ననాయుడు, బండలయ్య, చంద్రశేఖర్‌నాయక్, పరమేశ్వరాచారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 5 : ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతీ పాఠశాలలో కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బాబూజగ్జీవన్ రామ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జయంతిని నిర్వహించారు. అదే విధంగా కొండేరు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మంద జగన్నాథం, మంద శ్రీనాథ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్ రావు, నందిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, విజయ్‌కుమార్, వెంకటేశ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఏప్రిల్ 5: మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, ఏప్రిల్ 5: మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జానకిరాములు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, నాయకులు అజ్జ పాగ లక్ష్మణ్, యాంకి లింగన్న, దండు శ్రీను, సోంబాబు, వెంకటన్న, శ్రీను, కిశోర్, రామకృష్ణ, రాము, అనిల్, కురుమూర్తి, బుచ్చన్న, కృష్ణ, బాలమణ్యం, కృష్ణ, అంజి, భగవంతు, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మండలంలో...

గద్వాల రూరల్, ఏప్రిల్ 5: మండలంలోని పూడూరు, అనంతపురం, బీరెల్లి, జమ్మిచేడు, మెల్లచెర్వు, పరుమాల, కాకులారం, శెట్టిఆత్మకూరు, సంగాల, గోనుపాడు, కొత్తపల్లి తదితర గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు,కుల ప్రజా సంఘాల నాయకుల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హరికృష్ణ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బస్టాండ్ ఆవరణలో దళిత యువజన సంఘం, కుర్తిరావుల చెర్వు గ్రామంలో దళిత సమాఖ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో దళిత సమాఖ్య నాయకులు చంద్రాములు, విజయుడు, ఈదన్న, జమ్మన్న, దేవన్న, వెంకటన్న, బుడ్డన్న, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజోళి మండలంలో..

రాజోళి, ఏప్రిల్ 5: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట బాబూ జగ్జీవన్‌రావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, గంగిరెడ్డి, దస్తగిరి, ముగెన్న, విజయ్, ఆశీర్వాదం, రంగరాజు, భాస్కర్, రాజు, లక్ష్మణ పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, ఏప్రిల్ 5 : మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డీవై రామన్న, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీనివాస్ మాహారాజ్, దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు వెంకటన్న, టీచర్ ప్రకాశ్, శ్రీనివాసులు, రాజ్, మహేశ్, నాగరాజు, కర్రెన్న, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో మండలంలో...

కొత్తకోట, ఏప్రిల్ 5 : పట్టణంతో పాటు మండలంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుభాష్, ప్రశాంత్, బాలకృష్ణారెడ్డి, బాల్‌నారాయణ, రవీందర్‌రెడ్డి, నాగన్నసాగర్, రామ్మోహన్‌రెడ్డి, మహేశ్, చింటూ, కృష్ణారెడ్డి, బోయేజ్, వికాస్, ఇజ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ పట్టణంలో..

అయిజ, ఏప్రిల్ 5 : బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని అయిజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, ఏప్రిల్ 5: మున్సిపల్ కార్యాలయంతో పాటు మండలకేంద్రంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ కృష్ణయ్య, బిల్ కలెక్టర్ ప్రభాకర్, కేపీఏఎస్ నాయకులు ఆజయ్, శ్యాంసుందర్, దళిత సంఘాల నాయకులు పెద్దబాలరాజు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

వనపర్తిలో నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ రక్షితా మూర్తి

కొత్తకోటలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతీ పాఠశాలలో బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉద్యాన కళాశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 5 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. ఎంపీడీవో అజహర్ మొహీనుద్దీన్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రెడ్డితో కలిసి శుక్రవారం తిమ్మాపూర్ గ్రామంలోని మిషన్‌భగీరథ తాగునీటి సరఫరాను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని, అధికారులందరూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని చేతిపంపు మరమ్మతులు 7వతేదీలోగా పూర్తిచేయాలని, సింగిల్ ఫేస్ మోటార్లు వందశాతం పనిచేయాలన్నారు. అత్యవసర సమయాల్లో వ్యవసాయ బోర్లను లీజు కుతీసుకొని మంచినీటి సరఫరా చేయాలని, క్లోరినేషన్ విధిగా చేయాలని సూచించారు. అందుకు అవసరమైన నిధులను జీపీ ద్వారా వినియోగించుకోవాలని నిధుల కొరత ఉంటే ప్రత్యేక నిధులతో పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం గ్రామంలోని వాటర్‌ట్యాంక్‌ను పరిశీలించారు. గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలన్నారు. ఈ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీవో భాస్కర్, కార్యదర్శి స్వేత, అధికారులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలి

గద్వాల, ఏప్రిల్ 5: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో ఆయా గ్రామాల మహిళా ఐక్య సంఘం(వీవో) అధ్యక్షురాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి తరగతి నుంచి ముగ్గురు తల్లులతో (మహిళా సంఘాల సభ్యులు) కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇకపై పాఠశాలల్లో జరిగే సివిల్ వర్క్స్ పనులు కమిటీ తీర్మానాలతోనే కొనసాగుతునాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్డీవో నర్సింగ్‌రావు, పంచాయతీ రాజ్ ఈఈ విజయకుమార్, జిల్లా విద్యాశాఖాధికారిణి ఇందిర, జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్య పాల్గొన్నారు

తిమ్మాపూర్‌లో నీటి సరఫరా మార్గాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

5కే రన్‌ను విజయవంతం చేయాలి

వనపర్తి, ఏప్రిల్ 5: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా స్వీప్ యాక్టివిటీపై శనివారం జిల్లా కేంద్రంలో 5కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీపీఆర్‌వో సీతారామ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉదయం 6:30గంటలకు కలెక్టర్, ఎస్పీ 5కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ రన్‌లో ప్రజలు, యువకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

అయిజ రూరల్ , ఏప్రిల్ 5 : తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్సై విజయభాస్కర్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఏపీలోని కర్నూల్ పట్టణంలో జరిగే ఫంక్షన్‌కు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళాలను పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారన్నారు. నాలుగున్నర తులాల బంగారం, రూ.లక్షా ఇరవై వేల నగదును అపహరించినట్లు ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఉండవెల్లి ఏప్రిల్ 5 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన ఘటన శుక్రవారం తెల్లవారు జామున ఉండవెల్లి మండలం కంచుపాడు శివారులో 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన రాజేశ్ కొత్తగా మినీ బస్సును కొనుగోలు చేశాడు. బెంగుళూరులో మినీ బస్సు లోపలి భాగం మరమ్మతులు చేయించుకుని స్వగ్రామానికి బస్సు యజమాని రాజేశ్, డ్రైవర్ సురేశ్‌తో కలిసి ప్రయాణిస్తున్నారు. అయితే తెల్లవారుజామున 5గంటల సమయంలో ఉండవెల్లి మండలం కంచుపాడు శివారులోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ముందుగా వెళ్తున్న గుర్తుతెలియని వాహనం సడెన్ గా బ్రేక్ వేయడంతో మినీ బస్సు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురేశ్ అక్కడికక్కడే మృతి చెంది క్యాబిన్‌లో ఇరుకపోయాడు. ఘటనా విషయం తెలుసుకున్న పోలీసులు రెండు గంటల పాటు శ్రమించి సురేశ్ మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని అలంపూర్ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, నలుగురు కూతుర్లు ఉన్నారు. రాజేశ్‌ను అలంపూర్ దవాఖానకు తరలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. మృతుడి తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పేర్కొన్నారు.

తాగునీటి కటకట

- రెండు రోజులుగా నిలిచిన సరఫరా

వడ్డేపల్లి, ఏప్రిల్ 5 : మున్సిపాలిటీలో రెండు రోజులుగా తాగునీటి కటకట ఏర్పడింది. రామాలయం వద్ద 100కేవీ , వడ్డేపల్లికి వెళ్లే దారిలో ఉన్న 160కేవీ, 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కాంట్రాక్టర్ ఎర్త్‌పనులను చేస్తుండగా తాగునీటి పైపులు పగిలిపోయాయి. దీంతో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారు

ట్రాక్టర్ ట్రాలీపై ట్రాన్స్‌ఫార్మర్లు

వడ్డేపల్లికి వెళ్లేదారిలో ఉన్న 100కేవీ, 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్త్ పనులు చేస్తుండగా పైపులైన్లు పగిలిపోయి ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మె కూలిపోయింది. దీంతో కరెంట్, తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. కాలనీవాసులు ఆందోళన చేస్తుండటంతో రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ట్రాక్టర్ ట్రాలీపై ఉంచి సరఫరాను పునరుద్ధరించారు.

శాంతినగర్‌లో ట్రాక్టర్‌పై ఉంచిన ట్రాన్స్‌ఫార్మర్లు

కాంగ్రెస్ మాదిగల ద్రోహి

ఆత్మకూరు, ఏప్రిల్ 5: కాంగ్రెస